ప్రచురణార్థమైన

# భారతదేశ సర్వోన్నతన్యాయస్థానము
## సివిలు అప్పీలు అధికార పరిధి
## సివిలు అప్పీలు నెం.4939/2022

దేబిదుత్తమొహంతి ....అప్పీలుదారు

వర్సెస్

రంజన్ కుమార్ పట్నాయక్& ఇతరులు ....ప్రతివాదులు

## తీర్పు

**ఎం.ఆర్.షా. న్యాయమూర్తి.**

1. కటక్ లో ఉన్న ఒరిస్సా హైకోర్టు రిట్ పిటిషన్ (సివిల్) నంబరు.16437/2021లో అనుమతించిన తీర్పు, ఉత్తర్వులపై అసంతృప్తి చెంది ఆ కేసులోని 5వ ప్రతివాది ఈ ప్రస్తుత అప్పీలు దాఖలు చేసారు. రిట్ పిటిషన్ లో తీర్పు ద్వారా కటక్ జిల్లా కలెక్టర్ అసలు రిట్ పిటిషనర్ కు ఇచ్చిన 24-03-2021 తేదీ నాటి లీజు రద్దు ఉతర్వులను రద్దు చేసి మరల అదే అసలు రిట్ పిటిషనరుకు లీజును దాఖలు పరచారు. ఆ కేసులో హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ 5వ ప్రతివాది ఈ అప్పీలు దాఖలుచేసారు.

2. ఈ అప్పీలు దాఖలు చేయడానికి ముందు జరిగిన వాస్తవాలు క్లుప్తంగా ఈ విధంగా ఉన్నాయి:-

3. ఈ కేసుకు సంబంధించిన లీజు విషయంలో వేలం నోటీసు 08-01-2018 నాడు వెలువడింది. దానిలోని 5వ క్లాజ్ ప్రకారం వేలంలో పాల్గొనే పాటదారుడు రాయల్టీ మొత్తం ఇంకా ఇతర అదనపు మొత్తాలకు తక్కువ కాకుండా రెవిన్యూ ఆఫీసర్ నుండి ఒక సాల్వెన్సీ సర్టిఫికేట్ ను సమర్పించవలసి ఉంటుంది. ఆ పాటదారుడు తన యొక్క చరాస్థుల వివరాలను సమర్పించవలసి ఉంటుంది. ఆ వేలం నోటుసు ఒరిస్సా మైనర్ మినరల్స్ కన్సెషన్ రూల్స్ , 2016 ( ఇకపై దీనిని "ఓ.ఎం.ఎం.సి.

రూల్స్, 2016" గా సూచిస్తారు) ను ఉదహరిస్తూ ఇవ్వబడింది. ఈ అప్పీలులోని మొదటిప్రతివాది అనగా అసలు రిట్ పిటిషన్ ఈ టెండరు ప్రక్రియలో పాల్గొని తన యొక్క దరఖాస్తు నర్సింగాపూర్ తహశీల్దారు 07-12-2017 తేదీతో ఇచ్చిన సాల్వెన్సీ సర్టిఫికేట్ ను సమర్పించారు. ఈ సాల్వెన్సీ సర్టిఫికేటుని అతాఘర్ సబ్ కలెక్టర్ యొక్క 06-12-2017 తేదీ నాటి ఉత్తర్వులు ఉన్నప్పటికీ, జారీ చేశారు. ఇక్కడ ఒక విషయాన్ని ప్రస్తావించవల్సి ఉంది. 06-12-2017వ తేదీ నాడు , ఆ సబ్ కలెక్టర్ గారు సదరు సాల్వెన్సీ సర్టిఫికేట్ ను "గురుకృప చారిటబుల్ ట్రస్ట్ "పేరుతో ఇవ్వవల్సిందని ఉత్తర్వు ఇచ్చారు. కానీ తహశీల్దార్ అసలు రిట్ పిటిషనర్ పేరు మీద జారీ చేసారు. ఆ సమయానికి అసలు రిట్ పిటిషనర్ ఆ ట్రస్టుకు ఛైర్మన్ గా ఉన్నారు. అదే సర్టిఫికేట్ ను అసలు రిట్ పిటిషనర్ సమర్పించిన వేలం దరఖాస్తుకు జత పర్చారు.

3.1. వేలం దరఖాస్తులు తెరిచిన తరువాత తెల్సింది ఏమంటే అత్యధిక మొత్తానికి వేలం బిడ్ దాఖలు చేసిన వ్యక్తి సుకాంతి సాహు అని , రెండవ అధిక మొత్తానికి వేలం బిడ్ దాఖలు చేసిన వ్యక్తి అసలు రిట్ పిటిషనర్ అని , రిట్ పిటిషన్ లోని 5వ ప్రతివాది అయిన దేవీ దత్త మొహంతి మూడవ అత్యధిక మొత్తానికి దాఖలు చేసిన వ్యక్తి అని సుకాంతి సాహు దాఖలు చేసిన బిడ్ ను ఆమె డిఫాల్టర్ అయిన కారణంగా రద్దు చేశారు. రిట్ పిటిషనరు రెండవ అత్యధిక మొత్తానికి వేలం బిడ్ ను దాఖలు చేశారు కాబట్టి అతనికి 08-05-2019 తేదీన అతను దాఖలు చేసిన ప్రకారం అనగా క్యూబిక్ మీటరుకు రూ.142/- చొప్పున ఇసుక తోడుకొని వెళ్ళుటకు అంగీకారమౌనో , కాదో తెలియ పర్చాల్సిందని లెటర్ వ్రాశారు . రిట్ పిటిషనరు అంగీకారం తెలిపినారు. తరువాత లీజు పత్రము పై సంతకం చేసి దాఖలు చేయవల్సిందిగా చెప్పారు. రిట్ పిటిషనర్ రూ.26,28,450/- డిపాజిట్ చేసి తత్సబంధిత విషయాలు కూడా పూర్తి చేశారు. సుకాంతి సాహు తన యొక్క బిడ్స్ రద్దు చేసి రిట్ పిటిషనర్ బిడ్ ను ఆమోదించడం పై హైకోర్టులో రిట్ పిటిషన్ (సి)నెం.9023/2019 దాఖలు చేశారు. హైకోర్టు ప్రథమంగా యధాతథ స్థితిని కొనసాగించవల్సిందగా ఆదేశించినా , తరువాత కాలంలోఆ ఆదేశాలను తొలగించారు. రిట్ పిటిషనర్ కూడా తత్సంబంధిత సర్వాధికారియైన తహశీల్దారు , సదర్ తహశీల్దారు గారికి , తనకు అనుకూలంగా లీజు సర్టిఫికేట్ అమలు చేయవల్సిందిగా ఆదేశించవల్సిందిగా హైకోర్టులో రిట్ పిటిషన్ (సి)నెం.22660/2019 దాఖలు చేశారు. ఆ ప్రకారం 01-01-2020 తేదీన లీజు సర్టిఫికేట్ రిట్ పిటిషనరుకు అనుకూల ంగా అమలు చేశారు. అప్పుడు సుకాంతి సాహు రిట్

పిటిషనరుకు అనుకూల ంగా లీజు ఆమోదించడాన్ని ప్రశ్నిస్తూ రిట్ పిటిషన్ నెం.951/2020 హైకోర్టులో దాఖలు చేశారు. ప్రథమంగా హైకోర్టు సుకాంతి సాహుకు అనుకూలంగా స్టే ఉత్తర్వులు ఇచ్చినప్పటికి తరువాత కాలంలో స్టే ఉత్తర్వులు తొలగిస్తూ , అప్పటికే ఇచ్చిన లీజు అనేది రిట్ పిటిషన్ మీది తుది తీర్పుకు లోబడి ఉంటుందని ఆదేశాలు ఇచ్చారు.

3.2. తదనంతర కాలంలో మూడవ అత్యధిక బిడ్ దాఖలు చేసిన దేబీ దత్త మహంతి – ఈయన రిట్ పిటిషనులో 5వ ప్రతివాది మరియు ప్రస్తుత అప్పీలులో అప్పీలుదారు – హైకోర్టులో రిట్ పిటిషనరుకు ఇచ్చిన సాల్వెన్సీ సర్టిఫికేట్ ని సవాలు చేస్తూ రిట్ పిటిషన నెంబరు.3326/2021 దాఖలు చేశారు. ఈ పిటిషనర్ యొక్క అర్జీని పరిశీలించవల్సిందిగా కటక్ జిల్లా కలెక్టరును ఆదేశిస్తూ, రిట్ పిటిషన్ ను హైకోర్టు 04-02-2021 రోజున పరిష్కరించారు. ఆ విషయం కటక్ జిల్లా కలెక్టర్ వద్ద పెండింగులో ఉండగానే , ఈ కేసులోని అప్పీలుదారు రిట్ పిటిషన్ నెం.14241/2021 దాఖలు చేశారు. అది 19-04-2021 రోజున పరిష్కరింబడింది. దానిలోని ఆదేశాలలో, 08-03-2021 తేదీన నర్సింగ్ పూర్ తహశీల్దారు ఈ కేసులోని మొదటి ప్రతివాది (రిట్ పిటిషనర్) దాఖలు చేసిన సాల్వెన్సీ సర్టిఫికేటును రద్దు చేసినట్లును , ఈ రద్దు ఆదేశాలను ప్రశ్నిస్తున్న రిట్ పిటిషనర్ జిల్లా కలెక్టర్ వద్ద అప్పీలు దాఖలు చేసినట్లు (రాశారు). అదే కలెక్టరును ఈ కేసులోన్ని అప్పీలుదారు యొక్క అర్జీని అనగా రిట్ పిటిషనరుకు సాల్వెన్సీ సర్టిఫికేట్ జారీ చేయడాన్ని ప్రశ్నిస్తూ ఇచ్చిన అర్జీని 12-05-2021 తేదీలోగా పరిష్కరించవల్సిందిగా హైకోర్టు వారు ఆదేశించారు. అంత వరకు మొదటి ప్రతివాది (రిట్ పిటిషనర్) తన లీజు కార్యకలాపాలు కొనసాగించు కోవచ్చని ఆదేశించారు. 02-03-2021 తేదీన నర్సింగ్ పూర్ తహశీల్దారు అతాఘర్ సబ్ –కలెక్టరుకు లెటర్ వ్రాస్తూ అందులో మొదటి ప్రతివాది (రిట్ పిటిషనర్) గురుకృప ఛారిటబుల్ ట్రస్ట్ కు ఛైర్మన్ గా ఉన్నాడని , అతను తన పేరుతో సాల్వెన్సీ సర్టిఫికేట్ జారీ చేయమని అడిగారాని, కాని ఛారిటబుల్ ట్రస్ట్ కు ఛైర్మన్ గా ఉన్న కారణంగా, ట్రస్ట్ పేరుతో జారీ చేయవలసిన సాల్వెన్సీ అతని పేరు మీద జారీ చేసిన సాల్వెన్సీ సర్టిఫికేట్ సరిదిద్దుటకు కాబడినదని , ప్రస్తుతం అవసరమైన నోటుసు , చర్యలు తీసుకొంటున్నట్లు పేర్కొన్నారు.

3.3. తదనంతరం 08-03-2021 తేదీన తహశీల్దారు , కటక్ జిల్లా కలెక్టర్ గారికి మరొక లేఖను పంపారు. అందులో రిట్ పిటిషనరుకు జారీ చేసిన మునుపటి సాల్వెన్సీ సర్టిఫికేట్ రద్దు చేయబడినదని, ఛైర్మన్ గురుకృప ఛారిటబుల్ ట్రస్ట్ , కెందుపల్లి గ్రామం పేరు మీద మరొక సాల్వెన్సీ సర్టిఫికేట్ జారీ చేయవల్సిందని, కోరారు.

3.4. ఇంతలో 29-01-2021 తేదీన మొదటి ప్రతివాది (రిట్ పిటిషనర్) తాను బిడ్ తో దాఖలు చేసిన సాల్వెన్సీ సర్టిఫికేట్ స్థానంలో సమర్పించుటకు రూ.4.6కోట్లకు మరొక సర్టిఫికేట్ జారీ చేయవల్సిందిగా అభ్యర్ధించగా తహశీల్దారు , సదరు కటక్ గారు 27-01-2021 తేదీన ఆ ప్రకారం జారీ చేశారు. ఆ తరువాత , అప్పీలెంట్ దాఖలు చేసిన అర్జీ ఆధారంగా , జిల్లా కలెక్టర్ మొదటి ప్రతివాది (రిట్ పిటిషనర్) కి అనుకూలంగా జారీ చేసిన లీజును రద్దుపరుస్తూ అసలు గురుకృప ఛారిటబుల్ ట్రస్ట్ పేరుతో జారీ చేయాల్సిన సాల్వెన్సీ సర్టిఫికేట్ , మొదటి ప్రతివాది పేరున జారీ చేశారని , దాన్ని వేలం బిడ్ లో ఆయన ఉపయోగించుకోవడం అనేది చట్ట విరుద్ధం అని పేర్కొన్నారు. ఈ ఉత్తర్వులు 24-03-2021 రోజున వెలువరించారు. కలెక్టర్ గారి ఈ 24-03-2021 జారీ చేసిన ఉత్తర్వులను రిట్ పిటిషన రు తనను హైకోర్టులో దాఖలు చేసిన రిట్ పిటిషన్లో ప్రతివాదిగా ఉన్నాడు.

3.5. హైకోర్టులో మొదటి ప్రతివాది (రిట్ పిటిషనర్) ఓ.యం.యం.సి.( OMMC) నిబంధనలు , 2016 ప్రకారం చిన్న ఖనిజాల విషయంలో తహశీల్దారే సర్వాధికారియని , ఆ కారణంగా జిల్లా కలెక్టరుకు లీజును రద్దు పరచే అధికారం లేదని , తన పేరుతో సమర్పించిన లీజు సర్టిఫికేట్లోని తప్పులను సరిచేసి , సరియైన సర్టిఫికేటున్ని దాఖలు చేశానని , మొదటగా సమర్పించిన సాల్వెన్సీ సర్టిఫికేట్ ఛైర్మన్ ఉన్న ట్రస్ట్ పేరుతోనే జారీ చేయవల్సి ఉండేనని , తాను 29-01-2021 తేదీ నాడే మొదటగా జారీ చేసిన సాల్వెన్సీ సర్టిఫికేట్ స్థానంలో, తన పేరుతో మరొక సాల్వెన్సీ సర్టిఫికేట్ జారీ చేయమని అభ్యర్థించగా , ఆ ప్రకారం గానే జారీ చేశారని తద్వారా ఆలోపం కూడా సరిదిద్దానని, ఇదేమీ గమనించకుండా కలెక్టర్ రద్దు ఉత్తర్వులను జారీ చేశారని, వాదించారు.

3.6. పై వాదనలను ఖండిస్తూ రాష్ట్ర ప్రభుత్వం , అప్పీలుదారు (రిట్ పిటిషన్లో 5వ ప్రతివాది) తరువాత వాదనలను వినిపించారు. అప్పీలుదారు ప్రకారం రిట్ పిటిషనర్ దాఖలు చేసిన బిడ్ మొదటి దశ

నుండి చెల్లనేరదని , రిట్ పిటిషనర్ పేరుతో సక్రమమైన ఆమోదకరమైన సాల్వెన్సీ సర్టిఫికేట్ తో బిడ్ దాఖలు చేయని కారణంగా ఆ బిడ్ నే ఆమోదించకూడదని , సబ్ కలెక్టర్ యొక్క స్పష్టమైన ఉత్తర్వులను పాటించకుండా సమర్పించిన సాల్వెన్సీ సర్టిఫికేట్ సక్రమంగా జారీ చేయబడలేదని , రిట్ పిటిషనర్ పేరుతో జారీ చేసిన లీజు సర్టిఫికేట్ కలెక్టర్ సకారణం గానే రద్దు పరచారని , ఆ స్థానంలో మూడవ అత్యధిక మొత్తానికి బిడ్ దాఖలు చేసిన వ్యక్తికి లీజు ఇవ్వవల్సి ఉండేదని వాదించారు.

3.7. సవాలు చేయబడిన తీర్పు , ఉత్తర్వుల ప్రకారం సాల్వెన్సీ సెర్టిఫికేట్ ట్రస్ట్ పేరుతో జారీ చేయవల్సి ఉన్నా, రిట్ పిటిషన రు పేరుతో జారీ చేయడం అనేది సదుద్దేశముతో చేసిన పొరబాటు అని వెనువెంటనే దాన్ని రద్దు చేయించి , దాని స్థానంలో రిట్ పిటిషనర్ పేరున వేరే సాల్వెన్సీ సర్టిఫికేట్ సమర్పించినప్పటికి, కలెక్టర్ పై విషయాలను విస్మరించి లీజును రద్దు చేశారు అని హైకోర్టు భావించింది. హైకోర్టు తీర్పు ప్రకారం OMMC నిబంధనలు, 2016 ప్రకారం షెడ్యూలు ( IV) ను అనుసరించి సర్వాధికార్ని అయిన తహశీల్దారు మాత్రమే లీజును రద్దు పరచగలరని , పైన చెప్పిన రూల్స్ ప్రకారం జిల్లా కలెక్టర్ నేరుగా లీజును రద్దు పరచే అధికారం లేదు అని నిర్ణయించింది. పై కారణాలతో హైకోర్టు , జిల్లా కలెక్టర్ రిట్ పిటిషనరుకు వ్యతిరేకంగా వెలువరించిన రద్దు ఉత్తర్వులన్ను తన తీర్పు ద్వారా, త్రోసిపుచ్చారు.

3.8. పైన వివరించిన హైకోర్టు ఉతర్వులను సవాలు చేస్తూ రిట్ పిటిషన్లలోని 5వ ప్రతివాది (మూడవ అత్యధిక మొత్తానికి బిడ్ వేసిన వ్యక్తి), ఈ ప్రస్తుత అప్పీలును దాఖలు చేసుకొన్నారు.

4. శ్రీ ఆర్. బసవంత్ సీనియర్ న్యాయవాది అప్పీలుదారు తరపున, శ్రీ ఎ.యన్.యస్. నాడ్ కర్ని గౌరవ సీనియర్ న్యాయవాది మొదటి ప్రతివాది తరపున ఈ కోర్టులో తమ వాదనలు వినిపించారు.

4.1. శ్రీ ఆర్. బసంత్ ఈ కేసులోని వాస్తవాలు, పరిస్థితులు విస్మరించి హైకోర్టు ముఖ్యమైన విషయాల్లో పొరబడి జిల్లా కలెక్టర్ , కటక్ ఇచ్చిన 24-03-2021 తేదీ నాటి ఉతర్వులను రద్దు చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులు చెల్లనేరవు అని వాదించారు.

4.2. గురుకృప ఛారిటబుల్ ట్రస్ట్ పేరుతో ఇచ్చిన ఈ సాల్వెన్సీ సర్టిఫికేట్ మొదటి ప్రతివాది తన వ్యక్తిగత హోదాలో వేలంలో పాల్గొనుటకు ఉపయోగించుకోవడం అనేది సదుద్దేశముతో జరిగిన పొరపాటు గాను, ఏవిధమైన దురుద్దేశము లేదని భావించడం, అది ఒక సవరించదగిన లోపంగా భావించడం వంటి విషయాల్లో హైకోర్టు తీవ్రంగా పొరబడిందని కూడా శ్రీ బసంత్ వాదించారు.

4.3. ఆస్థి గురుకృప ఛారిటబుల్ ట్రస్ట్ కు చెందినదని , మొదటి ప్రతివాదికి చెందినది కాదనే విషయం అందరూ ఒప్పుకొంటున్న విషయమేనని, తత్కారణంగా సాల్వెన్సీ సర్టిఫికేట్ ను మొదటి ప్రతివాది వేలంలో పాల్గొనుటకు ఉపయోగించడం అనేది ఉద్దేశపూర్వకరమైన నేరం అవుతుందని ఆ కారణం చేత ఆయన వేసిన బిడ్ మొదటి దశ నుండి చెల్లనేరదని, చట్ట ప్రకారం ఉనికిలో లేనట్లేనని కూడా ఆయన వాదించారు.

4.4 అదే ట్రస్ట్ కు చెందిన అదే ఆస్థిని తన స్వంత ఆస్థిగా చూపించి మరొక సాల్వెన్సీ సర్టిఫికేట్ ని మరొక టెండరులో కూడా దుర్వినియోగం చేయడం మొదటి ప్రతివాది యొక్క నేరాలు చేసే పద్ధతిగా హైకోర్టు గ్రహించ లేదని కూడా ఆయన వాదించారు. ఇంకా ఆవిధంగా దుర్వినియోగం చేసినట్లు తహశీల్దారు, సబ్ – కలెక్టర్ గ్రహించి ఆ టెండర్ నుండి మొదటి ప్రతివాదిని అనర్హుడిని చేశారని కూడా ఆయన వాదించారు.

4.5. OMMC నిబంధనలు , 2016లోని నిబంధన 51 (7) వర్తింపు విషయంలో కూడా హైకోర్టు పొరబడిందని ఆయన వాదించారు. లీజు సర్టిఫికేట్లోని ఏదైనా ఒక నిబంధన పాటింపులో ఉల్లంఘించడం గాని , వైఫల్యం గాని జరిగినపుడు ఆ నిబంధన వర్తిస్తుంది. కాని ప్రస్తుత వివాదంలో వేలం /టెండరు పిలుపు నోటీసు , బిడ్స్ కు సంబంధించిన నిబంధనల విషయంలో ఉల్లంఘన ఉంది అని విన్నవించారు.

4.6. OMMC నిబంధనలు , 2016 కింద సర్వాధికారి తహశీల్దారు అని నిర్ణయించడంలో హైకోర్టు పొరబడిందని ఆ కారణం చేత మరియు తహశీల్దారుపై మొదటి ప్రతివాదితో కుమ్మక్కు అయినట్లు ఆరోపణలు ఉన్నప్పటికి , జిల్లా కలెక్టర్ ను ప్రథమ దశలో అభ్యర్థించ లేకపోయారని విన్నవించారు.

4.7. మరో కొత్త సాల్వెన్సీ సర్టిఫికేట్ పొందడంలో మొదటి ప్రతివాది యొక్క ప్రవర్తనను హైకోర్టు దృష్టిలోకి తీసుకోవడం విషయములో కూడా తీవ్రంగా పొరబడిందని శ్రీ బసంత్ వాదించారు. అసలు విషయం ఏమిటంటే బిడ్ దాఖలు చేసే సమయంలో సమర్పించిన సాల్వెన్సీ సర్టిఫికేట్ ముఖ్యంగాని, తర్వాత ఎప్పుడో సమర్పించిన సాల్వెన్సీ సర్టిఫికేట్ ముఖ్యం కాదని వాదించారు.

5. మొదటి ప్రతివాది యొక్క సీనియర్ న్యాయవాది ఈ ప్రస్తుత అప్పీలును శ్రీ ఎ.యస్.యస్. నాడ్ కర్ని తీవ్రంగా తప్పుపట్టి వ్యతిరేకించారు. హైకోర్టు పేర్కొన్న ప్రకారం మొట్ట మొదటిగా ఇచ్చిన 07-12-2017 సాల్వెన్సీ సర్టిఫికేట్ గురుకృప ఛారిటబుల్ ట్రస్ట్ పేరుకు బదులుగా మొదటి ప్రతివాది పేరు మీదుగా పొరబాటున జారీ చేశారని , తదనంతరం మొదటి ప్రతివాదే పాత సర్టిఫికేట్ స్థానంలో మరొకటి , జారీ చేయవాల్సిందిగా అర్జీ పెట్టుకొన్నారని , కొత్త సాల్వెన్సీ సర్టిఫికేట్ వెంటనే పొంది సమర్పించగా అది ఆమోదం పొందిందని, ఆ కారణంగా అతను దాఖలు చేసిన బిడ్ ఉనికిలో లేదని చెప్పడం గాని , అది ప్రథమ దశ నుండి చెల్లనేరదని చెప్పడం సబబు కాదని వాదించారు.

5.2. అది కాకపోయినా , ఓ.యం.యం.సి. 2016 నిబంధనల్లోని 51(7) నిబంధన కింద లీజును రద్దు చేసే అధికారం సర్వాధికారం అయిన తహశీల్దారుకే ఉందని , ఈ కేసులో జిల్లా కలెక్టర్ లీజును రద్దు చేశారని అందువల్లే హైకోర్టు , జిల్లా కలెక్టర్ , కటక్ వెలువరించిన ఉత్తర్వులు చెల్లవు అని పేర్కొన్న విధానం సబబైనదే అని కూడా వాదించారు.

5.3. అంతేకాకుండా, ఈ మధ్య కాలంలో లీజు కాలావ్యవధి పూర్తయినప్పటికి, కొత్త లీజు సర్టిఫికేట్ ఇరు పక్షాలు వ్రాసుకొన్నారని అది కూడా హైకోర్టు తీర్పువచ్చిన తరువాత వ్రాసుకొన్నారని కూడా వాదించారు.

6. మేము ఇరు పక్షాల గౌరవ సీనియర్ న్యాయవాదులు సుదీర్ఘంగా వినిపించిన వాదానలు విన్నాము.

7. అక్షేపిత హైకోర్టు తీర్పు, ఉత్తర్వుల ప్రకారం, జిల్లా కలెక్టర్, కటక్ 24-03-2021 తేదీ నాడు తన ఉత్తర్వు ద్వారా మొదటి ప్రతివాదికి అనుకూలంగా ఇచ్చి లీజు సర్టిఫికేట్ రద్దు చేస్తూ , హైకోర్టు ఈ క్రింద కారణాల చేత త్రోసిపుచ్చింది.

(i) పైన చెప్పబడిన 2016 సంవత్సరం నిబంధనలలోని నిబంధన 51(7) ప్రకారం తహశీల్దారే లీజు రద్దు చేయడానికి సర్వాధికారి అయినందు వల్ల , జిల్లా కలెక్టర్ వెలువరించిన రద్దు ఉత్తర్వులు ఏ అధికారం లేకుండా వెలువరించినవి.

(ii) 07-12-2017 తేదీన జారీ చేసిన మొదటి సాల్వెన్సీ సర్టిఫికేట్ పొరపాటుగా జారీ చేయడినది.

7.1. పైన చెప్పిన మొదటి కారణానికి సంబంధించి , ఇక్కడ గమనించుకోవల్సింది ఏమంటే నిబంధన 51(7), లీజు సర్టిఫికేట్లోని ఏదైనా నియమం ఉల్లంఘన జరిగినపుడు వర్తిస్తుంది. ఈ కేసు లీజు సర్టిఫికేట్లోని ఏ నియమం ఉల్లంఘనకు సంబంధించిన కేసు కాదు. చెల్లని సాల్వెన్సీ సర్టిఫికేట్ బిడ్ తో పాటు సమర్పించిన కేసు. అందువల్ల 51(7) నిబంధన ఈ కేసుకు వర్తించదు.

7.2. ఇక్కడ గమనించుకోవల్సిన జిల్లా కలెక్టర్ 24-03-2021 తేదీన వెలువరించిన ఉత్తర్వులు నిజానికి ఈ కేసులోని అప్పీలుదారు పెట్టుకొన్న అర్జీ మీద సరియైన నిర్ణయం తీసుకోవల్సిందని హైకోర్టు జారీ చేసే ఉత్తర్వుల ఫలితమే. అందువల్ల జిల్లా కలెక్టర్ 24-03-2021 తేదీన లీజు సర్టిఫికేట్ రద్దు పరుస్తూ వెలువరించిన ఉత్తర్వులు సరియైన అధికారం లేకుండా ఇచ్చిన ఉత్తర్వులని చెప్పడంలో హైకోర్టు పొరబడింది.

8. 07-12-2017 తేదిన జారీ చేసిన మొదటి సాల్వెన్సీ సర్టిఫికేట్ పొరపాటుగా జారీ చేసినదని హైకోర్టు అభిప్రాయానికి సంబంధించి ఇక్కడ గమనించవల్సిన విషయం ఏమంటే , మొత్తం ఆస్థికి గురుకృప ఛారిటబుల్ ట్రస్ట్ యజమాని అని తెలిసినప్పటికీ , మొదటి ప్రతివాది (రిట్ పిటిషనర్) సాల్వెన్సీ సర్టిఫికేట్ వ్యక్తిగత హోదాలో తన పేరు మీద జారీ చేయవల్సిందని తన అర్జీలో అభ్యర్ధించారు. అతాఘర్ సబ్ - కలెక్టర్ అందువల్ల తన 06-12-2017 తేదీ ఉత్తర్వులో , సర్టిఫికేట్ గురుకృప ఛారిటబుల్ ట్రస్ట్ పేరు జారీచేయాల్సిందేగా తహశీల్దారును ఆదేశించారు. అయినప్పటికీ,ఆ తహశీల్దారు మొదటి ప్రతివాది (రిట్ పిటిషనర్) పేరు మీదనే 07-12-2017 నాడు సాల్వెన్సీ సర్టిఫికేట్ జారీ చేశారు. కాబట్టి ఆ సర్టిఫికేట్ పొరబాటున జారీ చేశారని చెప్పడానికి వీలులేదు. ఒకవేళ సబ్ కలెక్టర్ , అత్తాఘర్ 06-12-2017 తేదీన తహశీల్దారుకు ఆ ఉత్తరం వ్రాసి ఉండకపోతే , తహశీల్దారు మొదటి ప్రతివాదికి (రిట్ పిటిషనర్) వ్యక్తిగత హోదాలో అతని పేరుతోనే , ట్రస్టుకు మొదటి ప్రతివాదే ఛైర్మన్ కనుక , సాల్వెన్సీ సర్టిఫికేట్ జారీ చేసి

ఉండేవారు. అప్పుడు పొరబాటున జారీ చేశారని అర్థం చేసుకోవచ్చు. కాని ఈ కేసులో సబ్ కలెక్టర్ ప్రత్యేకంగా సాల్వెన్సీ సర్టిఫికేట్ మొదటి ప్రతివాది పేరుతో అతని వ్యక్తిగత హోదాలో జారీ చేయవద్దని, ట్రస్టు పేరుతోనే జారీ చేయవల్సిందని ఆదేశించారు. కాబట్టి ఆ 07-12-2017 తేదీ సర్టిఫికేట్ మొదటి ప్రతివాది పేరు మీద పొరబాటుగా జారీ చేశారని చెప్పడానికి వీలులేదు. కాబట్టి సదరు ఆస్థిట్రస్ట్ కే సంబంధించినదని తెలిసినప్పటికి , సాల్వెన్సీ సర్టిఫికేట్ వ్యక్తిగత హోదాలో తన పేరు మీద జారీ చేయవల్సింది మొదటి ప్రతివాది ప్రయత్న పూర్వకంగా జారీ చేయి  ంచుకొన్నారు. సదరు సర్టిఫికేట్ దురుద్దేశ పూర్వకంగా అక్రమంగా తన స్వలాభం కొరకు తన లీజు బిడ్ తో కలిపి దాఖలు చేసి , లీజు తన పేరున పొందారు. ఆ కారణంగా ఆయన వేసిన బిడ్ మొదటి నుండి అక్రమమే, అసలు ఉనికిలోనే , లేనట్లు అటువంటి అక్రమ సాల్వెన్సీ సర్టిఫికేట్తో పొందిన లీజును కలెక్టర్ సక్రమంగానే రద్దు చేశారు.

8.1. ఈ దశలో ఇక్కడ గమనించవల్సిన విషయం ఏమంటే మొదటి ప్రతివాది సాల్వెన్సీ సర్టిఫికేట్ ప్రత్యామ్నాయం చేయుటకు అతన్ని అనుమతించమని 29-01-2021 తేదీ నాడు చేసిన దరఖాస్తు, అతని వ్యక్తిగత జారీ చేయబడిన 07-12-2017 నాటి మొదటి సాల్వెన్సీ సర్టిఫికేట్ పొరబాటున జారీ చేయబడిందనే కారణంతో కాదు. ఇతర భాగస్వామి మునుపు జారీ చేసిన సాల్వెన్సీ సర్టిఫికేట్ పైన దావా వేయవచ్చును , అందువల్ల మేము ఇతర ఆస్తుల పైన పొందిన సాల్వెన్సీ సర్టిఫికేట్తో ప్రత్యామ్నాయం చేయమని కోరుతున్నాము అని.

8.2. ఇక్కడ గమనించుకోవల్సిన మరో విషయం ఏమంటే , మొదటి ప్రతివాది తాను మొదట సమర్పించిన సాల్వెన్సీ సర్టిఫికేట్ వేరే టెండరులో కూడా దాఖలు చేశారు , కాని తహశీల్దారు , సబ్ కలెక్టర్ ఆ టెండర్ లో మొదటి ప్రతివాదిని అనర్హుడిగా ప్రకటించారు.

8.3. గురుకృప ఛారిటబుల్ ట్రస్ట్ పేరుతో మొదటి సాల్వెన్సీ సర్టిఫికేట్ జారీ చేయవల్సి ఉన్నప్పటికి , మొదటి ప్రతివాది తన వ్యక్తిగత పేరు మీద దాన్ని అక్రమంగా పొంది ,దుర్వినియోగ పరచారు. ఈ దశలో గమనించుకోవల్సిన మరో విషయం ఏమంటే , 07-12-2017 తేదీతో జారీ చేయబడిన ఆ సాల్వెన్సీ సర్టిఫికేట్ను తహశీల్దారు 08-03-2021 తేదీ నాడు రద్దు చేశారు. ఆ రద్దు ఉత్తర్వులు చివరకు ఖాయమైనాయి.

8.4. పాత సాల్వెన్సీ సర్టిఫికేట్ స్థానంలో మొదటి ప్రతివాది మరొక సాల్వెన్సీ సర్టిఫికేట్ దాఖలు చేశారు అనే వాదం విషయంలో గుర్తించుకోవాల్సిన సంగతి ఏమంటే బిడ్ తో పాటుగా దాఖలు చేసిన

సాల్వెన్సీ సర్టిఫికేట్ మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలి. అంతే గాని, తరువాత కాలంలో దాఖలు చేసిన సాల్వెన్సీ సర్టిఫికేట్ కాదు.

9. హైకోర్టు తీర్పు తర్వాత కూడా మొదటి ప్రతివాది మొదటి లీజు కాలవ్యవధి అనంతరం , నూతన లీజు సర్టిఫికేట్ సమర్పించారు ,అది కూడా ఆమోదించపబడింది అనే వాదనకు , ఇక్కడ గుర్తించుకోవల్సిన విషయం ఏమంటే ఈ కోర్టు తన యొక్క 18-05-2022 తేదీ ఉత్తర్వులో హైకోర్టు తీర్పు అనంతరము దాఖలు చేసిన నూతన లీజు సర్టిఫికేట్ , తన యొక్క అంతిమ తీర్పుకు లోబడి ఉంటుందనే విషయాన్ని స్పష్టంగా చెప్పింది.

10. పైన పేర్కొనబడిన కారణముల వలన హైకోర్టు , కటక్ జిల్లా కలెక్టర్ వెలువరించిన 24-03-2021 తేది ఉత్తర్వులు రద్దు చేయడంలో పెద్ద పొరపాటు చేసిందని భావిస్తున్నాము. కాబట్టి హైకోర్టు యొక్క అక్షేపించబడిన తీర్పు , ఉత్తర్వులు రద్దు చేయుటకు అర్హమైనవని నిర్ణయిస్తూ వాటిని త్రోసిపుస్తూ వాటిని రద్దుచేయడమైనది. కటక్ జిల్లా కలెక్టర్ 24-03-2021 తేదీ నాడు లీజును రద్దు చేస్తూ ఇచ్చిన ఉత్తర్వు సరియైనదేనని నిర్ణయించడమైనది. అక్షేపించబడిన తీర్పు , ఉత్తర్వులు రద్దు చేసిన కారణంగా మొదటి ప్రతివాది పేరు మీద ఉన్న నూతన లీజు సర్టిఫికేట్ కూడా రద్దు చేయుటకు అర్హమైనదిగా నిర్ణయించి, రద్దు చేయడమైనది.

పైన పేర్కొన్నబడిన కారణముల రీత్యా ఈ అప్పీలు ఆమోదించడమైనది. ఈ కేసు పరిస్థితులను బట్టి, ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వులు లేవు.

**...........న్యాయమూర్తి**

**(ఎం.ఆర్.షా)**

**...........న్యాయమూర్తి**

**(బి.వి. నాగరత్న)**

**న్యూఢిల్లీ,**

3, మార్చి 2023.